డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్ అరెస్టు

హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): దుస్తుల వ్యాపారం పేరుతో నగరానికి వచ్చిన నైజీరియన్ డ్రగ్స్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికిపోయాడు. అతని వద్ద రూ. 4 లక్షల విలువైన 16 గ్రాముల కొకైన్, రూ.20 వేల నగదు, ఐ-20 కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ రూ. 16 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్ శనివారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఒకారో కాస్మోస్ రామ్‌సే అలియాస్ ఆండీ 2014లో బిజినెస్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. అక్కడి నుంచి నైజీరియాకు దుస్తులు ఎగుమతి చేసేవాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి షేక్‌పేటలో స్థిరపడ్డాడు. దుస్తుల వ్యాపారం చేస్తున్నట్లు నటించి వాటి మాటున నైజీరియా నుంచి మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకొని సరఫరా చేసేవాడు. 2016లో మరో నైజీరియన్ అబ్రహం జాకబ్ ఒకోహోతో కలిసి జైలుపాలయ్యాడు. బయటకు వచ్చి బెంగళూరులో ఉన్న నైజీరియన్ ఒబాసితో కలిసి అక్కడ, హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఆండీ టెలీగ్రామ్ యాప్‌ను వినియోగిస్తూ వినియోగదారులను కోడ్ భాషలో సంప్రదిస్తూ గుట్టుగా కొకైన్, డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. దృష్టి సారించిన హెచ్ న్యూ ఇన్‌స్పెక్టర్ డానియెల్, ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బృందం సాంకేతిక ఆధారాలతో పట్టుకున్నారు. ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ స్మగ్లర్ లక్ష్మీపతి అరెస్టు

హైదరాబాద్ సిటీ : జైలుకెళ్లి వచ్చాక కూడా పద్ధతి మార్చుకోకుండా డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్ బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన లక్ష్మీపతి అలియాస్ లక్కీ బీటెక్ చదవడానికి నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో గంజాయికి అలవాటుపడ్డాడు. తర్వాత గంజాయి సరఫరా మొదలెట్టాడు. తనకున్న పరిచయాలతో అరకు, విశాఖ నుంచి గంజాయి, హాష్ ఆయిల్‌ను తెచ్చి నగరంలోని విక్రయిస్తూ పలుమార్లు కటకటాల పాలయ్యాడు. బయటకు వచ్చాక రూట్ మార్చి గోవా, ముంబై నగరాలకు టూరిస్టుగా వెళ్లి డ్రగ్స్ పెడ్లర్స్‌ను పరిచయం చేసుకున్నాడు. సరుకు కొనుగోలు చేసి గుట్టుగా ట్రావెల్స్ బస్సులో తెచ్చి నగరంలో కియా కారులో తిరుగుతూ వినియోగదారులకు సరఫరా చేసేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు హెచ్‌న్యూ ఇన్‌స్పెక్టర్ డానియెల్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి బృందం లక్ష్మీపతి అలియాస్ లక్కీని అరెస్టు చేశారు. అతని వద్ద రూ. 1.30 లక్షల విలువైన 43 ఎల్ఎస్‌డీ బ్లాట్స్, కియా కారు, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ రూ. 11.50 లక్షలు ఉంటుందని డీసీపీ తెలిపారు.

ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలిప్పిస్తానని టోకరా

- నిరుద్యోగుల వద్ద భారీగా నగదు వసూలు

పేట్‌బషీరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలిప్పిస్తానని నమ్మించిన ఓ కేటుగాడు నిరుద్యోగుల వద్ద భారీగా నగదు వసూలు చేసి పరారయ్యాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలానికి చెందిన కెతావత్ సంతోష్, సుగుణ దంపతులు కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్కు బాలాజీ అపార్ట్‌మెంట్‌లో మూడేళ్లుగా నివాసముంటున్నారు. సంతోష్ తాను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నానని, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలిసినవారు, పరిచయస్తులకు చెప్పి నమ్మించాడు. బంధువైన నవీన్, ప్రతీక్ రాజు, ప్రవీణ్, వీరేందర్, శేఖర్, సురేష్ వర్మ, వీరన్న, సురేంద్ర వద్ద రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు నగదు వసూలు చేశాడు. ఫేక్ హాల్‌టికెట్లతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ సమీపంలో తన కారులోనే వారితో పరీక్షలు రాయించి ఉత్తీర్ణత పొందినట్లుగా ఫేక్ సర్టిఫికెట్లు, అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చాడు. వాటితో బాధితులు గత నెల 27న బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి వెళ్లగా.. అవి ఫేక్‌గా అధికారులు గుర్తించారు. మోసపోయామని గ్రహించిన బాధితులు శనివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. పలుజిల్లాలకు చెందిన మొత్తం 54 మంది నిరుద్యోగుల వద్ద రూ. 64 లక్షల వరకు కాజేసినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారు.

రూ. 4 కోట్లు కొట్టేసిన ఇద్దరి అరెస్టు

హైదరాబాద్ సిటీ : కంపెనీ పేరులోని అక్షరాలు మార్చి, తాను పనిచేస్తున్న సంస్థకే టోపీ పెట్టిన ఇద్దరు ఉద్యోగులను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగ అధికారులు అరెస్ట్ చేశారు. చెంగిచెర్లకు చెందిన యాసిరెడ్డి అనిల్ కుమార్ (41), సికింద్రాబాద్‌కు చెందిన మందల రాజ్‌కుమార్‌లు ఇస్తారా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఫ్లోర్ మేనేజర్లుగా పనిచేస్తున్నాడు. సహోద్యోగి రాజ్‌కుమార్‌తో పాటు నగరంలో సంస్థ నిర్వహణలో ఉన్న ఫుడ్‌కోర్టుల ఉద్యోగులతో కలిసి అనిల్‌కుమార్ మోసానికి తెరతీశాడు. 'ఇస్తారా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' పేరును పోలిన విధంగా 'ఇస్తా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో సంస్థను స్థాపించాడు. ఫుడ్‌కోర్టు కౌంటర్లలో తను స్థాపించిన సంస్థకు చెందిన క్యూఆర్ కోడ్‌ను పెట్టి కస్టమర్ల డబ్బును తన ఖాతాలోకి మళ్లించేవాడు. రాబడిలో తగ్గుదల గుర్తించిన సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా బాగోతం బయట పడింది. ఉద్యోగులు మోసపూరితంగా రూ.4.15 కోట్లు కాజేశారని, వారిపై చర్య తీసుకోవాలని సంస్థ ప్రతినిధి మహ్మద్ ఇర్షాద్ హుస్సేన్ సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రధాన సూత్రధారి అనిల్‌కుమార్, అతడికి సహకరించిన రాజ్‌కుమార్‌ను అరెస్ట్‌చేశారు. విచారణలో నిందితుడు అనిల్‌కుమార్ రూ. 2 కోట్ల మేర సంస్థ డబ్బు తన ఖాతాలోకి మళ్లించినట్టు అంగీకరించాడు. రూ.70లక్షల వరకు తనకు సహకరించిన ఉద్యోగులకు ఇచ్చానని, రూ. 60లక్షలు చిట్టీ కట్టానని, మిగతా డబ్బు ఖర్చుచేశానని, రాజ్‌కుమార్‌కు రూ. 10 లక్షలు ఇచ్చినట్టు చెప్పాడు.

రుణం ఇప్పిస్తామని రూ.18.67 లక్షలు కాజేత..

హైదరాబాద్ సిటీ : రుణం ఇస్తామని చెప్పి ఓ ప్రైవేట్ ఉద్యోగి వద్ద రూ.18.67లక్షలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. వివరాలిలా ఉన్నాయి. నగరానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి రుణాలిచ్చే సంస్థల కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. సిటీ క్యాపిటల్ సర్వీస్ ప్రకటన చూసి ఫోన్‌లో వారిని సంప్రదించాడు. వారి సూచన మేరకు ప్రొఫైల్ పంపిన తర్వాత లోన్ అప్రూవల్ అయినట్లు లెటర్ పంపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే మిగతా పని మొదలెడతామని చెప్పడంతో బాధితుడు వారి ఖాతాకు కొంత డబ్బు బదిలీ చేశాడు. వివిధ పత్రాల అప్‌లోడ్, లీగల్ ఓపీనియన్, లోన్ ఇన్సూరెన్స్ అంటూ వివిధ రకాల ఫీజులతో రూ. 18.67 లక్షలు వసూలు చేశారు. ఎంతకూ రుణం ఇవ్వక పోవడంతో బాధితుడు గట్టిగా నిలదీశాడు. దీంతో అవతలి వ్యక్తులు స్పందించడం మానేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

నెల వ్యవధిలో రూ.4.09 కోట్లు ఫ్రీజ్ చేశాం: సీపీ

సైబర్ నేరాల ఫిర్యాదులపై స్పందించిన సైబర్ క్రైం అధికారులు మే 1 నుంచి 31 వరకు వివిధ బ్యాంకులకు చెందిన ఖాతాల్లోని రూ. 4,09,23,217 ఫ్రీజ్ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఖాతాల్లోని డబ్బును బాధితులకు తిరిగి ఇచ్చేందుకు కోర్టులో పిటీషన్ వేశామన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి సంపాదించిన డబ్బును ఫ్రీజ్ చేయడం ద్వారా నేరగాళ్లకు కళ్లెం వేయడంతోపాటు బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. నెల వ్యవధిలో బాధితుల ఫిర్యాదుతో పెద్ద మొత్తంలో డబ్బు సీజ్ చేయడం సైబర్ క్రైం అధికారుల మెరుగైన పనితీరుకు నిదర్శనమని కితాబిచ్చారు.

హత్యలు, దోపిడీలకు పాల్పడుతున్న

ఐదుగురు రౌడీషీటర్ల అరెస్టు

హైదరాబాద్ సిటీ : దారి దోపిడీలు, హత్యలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఐదుగురు రౌడీషీటర్లను సిటీ సౌత్‌ఈస్టు, సౌత్‌వెస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేశారు. వారి నుంచి దేశవాళీ తుపాకీ, 5 రౌండ్ల బుల్లెట్లు, 4 పెద్ద కత్తులు, రెండు ఇనుపరాడ్లు, యాక్టివా వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ వివరాలు వెల్లడించారు. కిస్మత్‌పూర్‌కు చెందిన షేక్ ఇర్ఫాన్ డ్రైవర్. ఇతడిపై రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. భౌతిక దాడులు, హత్యలు, దారిదోపిడీలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటాడు. ఇతడిపై ట్రై కమిషనరేట్ పరిధిలో 34 కేసులున్నాయి. లంగర్‌హౌజ్‌కు చెందిన రౌడీషీటర్ షేక్ ఇస్మాయిల్‌తో ఇర్ఫాన్‌కు శత్రుత్వం ఉంది. అతడ్ని అంతమొందించాలని పథకం వేశాడు. ఈ విషయం స్నేహితులైన కాళీమందిర్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్, మాదన్నపేటకు చెందిన రౌడీషీటర్ మహ్మద్ అక్బర్ పాషా, మీర్‌చౌక్‌కు చెందిన రౌడీషీటర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ క్విజార్ యాకుబ్‌కి చెప్పాడు. దేశవాళీ తుపాకీ, 5 రౌండ్ల బుల్లెట్స్‌ను నాందేడ్‌లో రూ. 20 వేలకు కొనుగోలు చేశారు. ఇర్ఫాన్ గ్యాంగ్‌పై నిఘాపెట్టిన సౌత్‌ఈస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం నలుగురిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా ఇర్ఫాన్ ప్రత్యర్థి షేక్ ఇస్మాయిల్ ఆదిల్ ఈ ఏడాది జనవరిలో బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తన అనుచరుల్లో ఒకరైన ముబారక్ సిగర్‌ను హత్య చేశాడు. ఈ కేసులో జైలుకెళ్లిన ఇస్మాయిల్ ఇటీవలే బయటకు వచ్చాడు. మరిన్ని నేరాలు చేయడానికి పెద్ద పెద్ద కత్తులను సిద్ధం చేసుకున్నాడు. నిఘా పెట్టిన సౌత్‌వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతని వద్ద 4 పెద్ద కత్తులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురు ఘరానా నేరస్థులను అరెస్టు చేశారు.

గ్రేటర్‌లో 23 బస్ డిపోల్లో

ఈవీ చార్జింగ్ స్టేషన్లు!



- ఎలక్ట్రిక్ బస్సులు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీ ముందస్తు ఏర్పాట్లు
- హెచ్‌టీ లైన్లతో ఈవీ స్టేషన్ పనులు ప్రారంభం

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గ్రేటర్ జోన్‌లో ప్రతి బస్‌డిపోలో ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తెచ్చేదిశగా ఆర్టీసీ పనులు మొదలుపెట్టింది. కంటోన్మెంట్, మియాపూర్ 1 డిపోలో ఎలక్ట్రిక్ బస్సుల చార్జింగ్ కోసం ఇప్పటికే ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసిన ఆర్టీసీ, గ్రేటర్‌జోన్‌లోని మరో 23 బస్‌డిపోల్లో ఈవీ (ఎలక్ట్రికల్ వెహికిల్) చార్జింగ్ స్టేషన్లు జూలై చివరినాటికి అందుబాటులోకి తెచ్చేదిశగా అడుగులేస్తోంది. ప్రస్తుతం గ్రేటర్‌జోన్‌లో 62 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా మరో 20ఎలక్ట్రిక్ బస్సులు జూన్ చివరినాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో హెచ్‌సీయూ, ముషీరాబాద్, కూకట్‌పల్లి, బీహెచ్‌ఈఎల్, మియాపూర్-1తో పాటు ఫలక్‌నుమా, ఫరూక్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, బండ్లగూడ, హయత్‌నగర్-1, హయత్‌నగర్-2, మిధాని, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, చెంగిచెర్ల, కుషాయిగూడ, జీడిమెట్లతో పాటు అన్ని బస్ డిపోల్లో ఈవీ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. జూలై చివరి నాటికి బస్‌డిపోల్లో దశలవారీగా ఈవీ స్టేషన్ల ప్రారంభానికి ఆర్టీసీ చర్యలు చేపట్టింది. జిల్లా బస్సుల కోసం పలు డిపోలు, సిటీబస్సుల కోసం మరికొన్ని బస్‌డిపోల్లో ఈవీ స్టేషన్లను కేటాయించేలా ఏర్పాట్లు చేస్తోంది.

24ఈ రూట్‌లో కొత్తగా 8 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

- ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ - సికింద్రాబాద్‌కు రేపటి నుంచి షురూ..
- పుష్పక్ ఏసీ బస్సులకు కొత్తగా నెలవారీ రూట్ పాస్

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఈసీఐఎల్ క్రాస్ రోడ్ నుంచి సికింద్రాబాద్ (రూట్ నెంబర్ 24ఈ)వరకు 8 కొత్త మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులను గ్రేటర్‌ఆర్టీసీ సోమవారం (జూన్ 3)నుంచి అందుబాటులోకి తెస్తుంది. ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ నుంచి వయా ఏఎస్‌రావునగర్, సైనిక్‌పురి, షాపింగ్‌కాంప్లెక్స్, అమ్ముగూడ, నాగదేవత దేవాలయం, లాల్‌బజార్, కార్ఖానా, జేబీఎస్ మీదుగా సికింద్రాబాద్‌కు చేరుకుంటాయని గ్రేటర్‌ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ నుంచి సికింద్రాబాద్ మొదటి బస్సు ఉదయం 5.53, చివరి బస్సు రాత్రి 9.07నిమిషాలకు ఉంటుంది. సికింద్రాబాద్ నుంచి ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్‌కు మొదటి బస్సు ఉదయం 6.30, చివరి బస్సు రాత్రి 8.52 నిమిషాలకు ఉంటుందని అధికారులు తెలిపారు.

పుష్పక్ ఏసీ బస్సులకు రూట్ పాస్‌లు

పుష్పక్ ఏసీ బస్సుల్లో ప్రయాణించేవారి కోసం తొలిసారిగా రూట్ పాస్‌లను ఆర్టీసీ ప్రవేశపెట్టింది. శంషాబాద్, ఆరాంఘర్, బాలాపూర్, గచ్చిబౌలి నుంచి రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్ట్‌కు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం రూట్‌పాస్‌లను ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. పుష్పక్ ఏసీ బస్సులు నిరంతరం ఏసీ సౌకర్యంతో 24 గంటల పాటు ఏసీ, ఏఎం, ఏఎల్, ఏజీ రూట్లలో ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లో అన్ని బస్‌పాస్ కేంద్రాల్లో రూట్‌పాస్‌లు అందుబాటులో ఉంటాయని, వివరాలకు 8008204216/9959224811లను సంప్రదించవచ్చన్నారు.

రూట్	ప్రారంభం - ముగింపు	బస్‌చార్జీ	నెలవారీ బస్‌పాస్	రూట్ బస్‌పాస్ (కొత్తగా అందుబాటులోకి తెచ్చింది)
ఏసీ/ఏఎం	శంషాబాద్ - ఎయిర్‌పోర్ట్	100	5,000	2,110
ఏపీ/ఏఎం	అరంఘర్ - ఎయిర్‌పోర్ట్	150	7,500	3,160
ఏఎల్	బాలాపూర్ - ఎయిర్‌పోర్ట్	100	5,000	2,110
ఏజీ	గచ్చిబౌలి - ఎయిర్‌పోర్ట్	250	12,500	4,210

కేన్సర్ విజేతలకు విక్టరీ బెల్

- నమ్మకం, విజయానికి చిహ్నం
- అపోలో కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి



విక్టరీ బెల్‌ను మోగిస్తున్న కేన్సర్ విజేత, అపోలో కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కేన్సర్‌ను జయించిన బాధితులు మోగించే బెల్ బాధపడే రోగుల మనో ధైర్యాన్ని కల్పిస్తుందని అపోలో కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి తెలిపారు. కేన్సర్‌ను జయించామని, మీరు మీకు ఉపశమనం కలుగుతుందనే సందేశాన్ని ఈ విక్టరీ బెల్ ద్వారా సూచిస్తుందని విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందని అన్నారు. అపోలో కేన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో కేన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ కేన్సర్ సర్వైవర్స్ డేను శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, కేన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్'ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రి గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీత రెడ్డి మేసేజ్ పంపించారు. ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు. ఈసందర్భంగా కేన్సర్‌ను జయించిన వారిని, చికిత్స పొందుతున్న రోగులను సత్కరించారు. పలువురికి బహుమతులు అందజేశారు.

ఇంటీరియువర్ షో అదుర్స్





హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఇంటీరియర్ డిజైనింగ్‌లో కొత్త ధోరణులను అనుసరిస్తూనే తమదైన సృజనాత్మకత చూపుతూ హ్యామ్స్‌టెక్ ఇంటీరియర్ డిజైన్ ఇనిస్టిట్యూట్ విద్యార్థులు తమ వార్షిక షో 'ఇంటీరియువర్ 2024'ను శనివారం నిర్వహించారు. మాదాపూర్‌లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ షోలో 200మంది ఔత్సాహిక డిజైనర్లు సృష్టించిన 70కు పైగా అద్భుతమైన డిజైన్లను ప్రదర్శించారు. భారతీయ డిజైనర్ షణ్ముంగుప్తా మార్గనిర్దేశనంలో విద్యార్థులు సంప్రదాయాన్ని మిళితం చేస్తూనే సమకాలీన ధోరణులను ప్రదర్శించిన తీరు ఆకట్టుకుంది.

రోడ్లపై చెత్త వేస్తే జరిమానా



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జీహెచ్ఎంసీ అధికారులు

ఖైరతాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఇళ్లల్లోని చెత్తను స్వచ్ఛ ఆటోల కార్మికులకు మాత్రమే ఇవ్వాలని ఇవ్వాలని జీహెచ్ఎంసీ ఉద్యోగులు అవగాహనా కల్పించారు. శనివారం ఖైరతాబాద్‌లోని మహాభారత్ నగర్, బీజేఆర్ నగర్‌లలో ఇంటిటికీ వెళ్లి మహిళలకు అవగాహన కల్పించారు. రోడ్లపైన, ఇతర కూడళ్లలో చెత్త వేస్తే అధికారులు జరిమానా విధిస్తారని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులతో పాటు ఎస్ఎఫ్ఏ సుధాకర్, ఆర్‌పీ నీల పాల్గొన్నారు.

సైబర్ నేరాలను నియంత్రించాలి



మీడియాతో మాట్లాడుతున్న బీజేపీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షురాలు జూటూరి కీర్తిరెడ్డి

బంజారాహిల్స్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల కారణంగా మధ్య, పేదతరగతి ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని బీజేపీ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షురాలు జూటూరి కీర్తిరెడ్డి అన్నారు. సైబర్ నేరాలను అరికట్టాలని కోరుతూ ఆమె శనివారం డీజీపీ రవిగుప్తాకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... అధిక ఆదాయం పేరిట ఇంట్లో ఉండే గృహిణులను లక్ష్యంగా చేసుకొని సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారని, రకరకాల ఆశలు చూపించి ఉన్నదంతా ఊడ్చేస్తున్నారని, దీన్ని వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా చితికిపోతున్నాయని అన్నారు. క్రికెట్, తదితర బెట్టింగ్‌ల కారణంగా యువత సర్వస్వం కోల్పోతున్నారని, పరిస్థితి ఇలాగే ఉంటే కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరాల విషయంలో బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, కాంగ్రెస్ కూడా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి సైబర్ నేరాలను నియంత్రించేందుకు చర్యలు చేపట్టడంతో పాటు ప్రజల్లో అవగాహన తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. డీజీపీ సానుకూలంగా స్పందించారన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహిళా నాయకురాలు అనంత లక్ష్మీ, ప్రసన్న తదితరులు ఉన్నారు.



వందనాలు వందనాలు తెలంగాణ తల్లి పాటల సీడీని ఆవిష్కరిస్తున్న పాశం యాదగిరి, పృథ్వీరాజ్ యాదవ్, బి.మోహన్,ప్రేమ్ రాజ్, విష్ణు కిషోర్

పరాయి గొంతులతో రాష్ట్ర గీతాన్ని పాడిస్తారా?

- తెలంగాణలో కళాకారులు లేరా..?
- అందెశ్రీ కాదు అందనిశ్రీ.. క్షమాపణ చెప్పాలి
- సీఎం పునరాలోచించుకోవాలి
- కళాకారులను మోసం చేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్

పంజాగుట్ట, జూన్ 1(ఆంధ్రజ్యోతి): 'పరాయి గొంతులను కిరాయికి తెచ్చుకుని తెలంగాణ రాష్ట్ర గీతం 'జయజయహే'ను ఎందుకు పాడిస్తున్నారు.. తెలంగాణ కళాకారులను ఎందుకు అవమానపరుస్తున్నారు.. మోసం చేస్తున్నారు..' అని పలువురు ప్రశ్నించారు. పరాయి రాష్ట్ర కళాకారుల కబంధ హస్తాల కింద ఇక్కడి కళాకారులు నలిగిపోతున్నారని, రాష్ట్ర అవతరణ వేడుకలకు కళాకారులను పిలవకపోవడం శోచనీయమని వారు అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కళాకారులను మోసం చేశాయని ఆరోపించారు. ఆయన అందెశ్రీ కాదు అందనిశ్రీ అని, కళాకారులకు ఆయన క్షమాపణ చెప్పాలని, ప్రస్తుత గీతాన్ని నిలిపివేసి తెలంగాణ వారితోనే రూపొందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి పునరాలోచించుకోవాలన్నారు. తెలంగాణ సినీ మ్యుజీషియన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో తెలంగాణ కళాకారుల ఆత్మగౌరవ గర్జన సభ జరిగింది. అసోసియేషన్ అధ్యక్షుడు బల్లెపల్లి మోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ పృథ్వీరాజ్ యాదవ్, సినీ డైరెక్టర్ ప్రేమ్‌రాజ్, సంగీత దర్శకుడు విష్ణుకిషోర్, సుధాకర్, సినీ జర్నలిస్ట్ లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో జరిగే వాటికి సూత్రధారి చంద్రబాబునాయుడు అయితే పాత్రధారి రేవంత్‌రెడ్డి అని పాశం యాదగిరి విమర్శించారు. కీరవాణి.. గద్దర్ కాలిగోటికి సరిపోతడా అని ప్రశ్నించారు. పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని మళ్లీ ఏపీలో కలపాలని కుట్ర జరుగుతోందని ఆరోపించారు. అనంతరం క్రిష్ణబాబుగౌడ్ రచన చేసి రూపొందించిన వందనాలు వందనాలు తెలంగాణ తల్లి పాటల సీడీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో విజయ్, సుధాకర్‌తో పాటు పలువురు కళాకారులు, సంగీత దర్శకులు పాల్గొన్నారు.

బైక్‌ల దొంగలముఠా అరెస్ట్

- 19ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

పంజాగుట్ట, జూన్ 1(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లోని పలు ప్రాంతాల్లో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలను దొంగలిస్తున్న దొంగల ముఠాను సైఫాబాద్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 19ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డీఐ పి.నరేష్ తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫైజాబాద్ జిల్లా బహు మండల్ రిదౌలీ గ్రామానికి చెందిన అక్బర్ మీర్జా అలియాస్ గుడ్డు(54) నగరంలోని రాజేంద్రనగర్‌లో ఉంటూ ఎంబ్రాయిడరీ పని చేస్తున్నాడు. నాంపల్లికి చెందిన కారుడ్రైవర్ అబ్దుల్ సలీమ్‌ఖాన్ అలియాస్ సలీమ్(55), బహదూర్‌పురా ఎంఎంపహాడీ ఖాయంనగర్‌కు చెందిన మీర్‌వాసి హైదర్ మూస్వి(34), సూర్యాపేట జిల్లాకు చెందిన రాజు(38) (మసాబ్‌ట్యాంక్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో వంటపని) వీరంతా ఒక ముఠాగా ఏర్పడ్డారు. దురలవాట్లకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించడానికి ద్విచక్ర వాహనాలను దొంగలించాలని అనుకున్నారు. మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో ని పలు ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో వెళ్లి వాహనదారుల కదలికలను గమనిస్తుంటారు. వాహన యజమానులు ద్విచక్ర వాహనాలను పార్క్ చేసి అక్కడి నుంచి వెళ్లగానే మాస్టర్ కీతో వాటిని దొంగిలిస్తుంటారు. ఇటీవల ద్విచక్రవాహనాల దొంగతనాలు అధికంకావడంతో సైఫాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సైఫాబాద్ ప్రాంతంలో మహ్మద్ అబ్దుల్ సలీమ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా ముఠాతో కలిసి ద్విచక్రవాహనాలు దొంగలిస్తున్నట్లు అంగికరించాడు. గతంలో హైదరాబాద్ కమిషనరేట్‌లోని నాంపల్లి, నారాయణగూడ, బాగంబజార్, కర్నూల్ జిల్లా ఓవర్కల్ పోలీస్ స్టేషన్లలో ఆటోమొబైల్ దొంగతనాల కేసులో అరెస్టు అయి జైలుకు కూడా వెళ్లాడు. అతనిపై పీడీ యాక్ట్ కూడా పెట్టారు. అతనిచ్చిన సమాచారం మేరకు మరో ముగ్గురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఎస్‌ఐ నిరంజన్ దర్యాప్తు చేస్తున్నారు. ముఠాను పట్టుకున్న అధికారులు, సిబ్బందిని పైఅధికారులు అభినందించారు.

జై హనుమాన్



సువర్చల సహిత హనుమాన్ కల్యాణం చేస్తున్న అర్చకులు



నందినగర్‌లో పూజలు చేసిన కార్పొరేటర్ కవితారెడ్డి

బంజారాహిల్స్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): శ్రీనగర్‌కాలనీ వెంకటేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలోని హనుమాన్ దేవాలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజారాహిల్స్‌లో సువర్చల సహిత హనుమాన్ కల్యాణం వీక్షించేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. నందినగర్ హనుమాన్ ఆలయంలో కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పంజాగుట్ట: వెంగళరావునగర్ డివిజన్‌లోని జీటీఎస్ ఆలయంలో శనివారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ కమిటీ చైర్మన్ చిన్న రమేష్, కమిటీ సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు దేవేందర్ శర్మ, అర్చకులు లక్ష్మీనారాయణ మూర్తి, ఫణిందర్ శర్మ, నర్సింహమూర్తి, శశికాంత్ పాండే, తదితరులు పాల్గొన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా వెంగళరావునగర్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో ఎస్ఆర్ నగర్ బస్టాప్ వద్ద అన్నప్రసాద వితరణ జరిగింది. కార్యక్రమంలో సభ్యులు అర్జున్, శరత్, రఘు, సురేష్, శ్యామ్, చిన్న, అనిల్, సత్యనారాయణ, వీరస్వామి, నాగేశ్వర రావు, జబ్బర్, సుప్రియగౌడ్, ఉదయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు. జవహర్ నగర్ హనుమాన్ ఆలయంలో కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ సంస్థ జాతీయ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పి.వి.రవి శేఖర్ రెడ్డి, తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.



జీటీఎస్ ఆలయంలో హోమంలో ఆలయ కమిటీ చైర్మన్ చిన్న రమేష్, భక్తులు



వెస్ట్ మారేడుపల్లి సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో శనివారం భక్తాంజనేయ స్వామి సన్నిధిలో హనుమాన్ జన్మోత్సవం



దర్శనం కోసం క్యూ లైన్లలో నిలుచున్న భక్తులు



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



మెట్టుగూడ, ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత

ఘనంగా హనుమాన్ జన్మోత్సవం

హనుమాన్ జన్మోత్సవం సందర్భంగా సికింద్రాబాద్, కంటోన్మెంట్, సనత్‌నగర్ పరిధిలో హనుమాన్ దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయాన్నే స్వామివారిని దర్శించుకు నేందుకు భక్తులు ఆలయాలలో క్యూకట్టారు. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బోయినపల్లి, జూన్ 01 (ఆంధ్రజ్యోతి): హనుమాన్ జన్మోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ బోయిన్‌పల్లిలోని తాడ్‌బంద్ హనుమాన్ దేవాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా పరిసర ప్రాంతాలు రంగురంగుల పూలమాలలతో విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శనివారం ఉదయం నుంచి ఆలయానికి ఇరువైపులా కిలోమీటరు దూరం వరకు భక్తులు క్యూలైన్‌లలో బారులు తీరారు. మండుతున్న ఎండలను దృష్టిలో ఉంచుకుని దానికి తగ్గట్టుగా ఏర్పాట్లు చేశామని ఆలయ ఈవో అంబుజా తెలిపారు. ఆలయానికి వచ్చే భక్తులకు కూడా ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. బోయినపల్లి లా అండ్ ఆర్డర్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డితో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నాగయ్యల ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు.



తార్నాకలోని లక్ష్మీ గణపతి దేవాలయంలో జీహెచ్‌ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీకా రెడ్డి



సికింద్రాబాద్ కళాసిగూడలో కాంగ్రెస్ పార్టీ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి కె.సురేష్, వెల్డింగ్ శ్రీనుల ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ



తాడ్‌బంద్ ఆంజనేయస్వామిని దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన పట్నం సునీతామహేందర్‌రెడ్డి



భక్తులకు అన్నదానం చేస్తున్న ఈఓ మహేందర్ రెడ్డి

డ్రగ్స్ సరఫరా చేస్తున్న నైజీరియన్ అరెస్టు

హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): దుస్తుల వ్యాపారం పేరుతో నగరానికి వచ్చిన నైజీరియన్ డ్రగ్స్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికిపోయాడు. అతని వద్ద రూ. 4 లక్షల విలువైన 16 గ్రాముల కొకైన్, రూ.20 వేల నగదు, ఐ-20 కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ రూ. 16 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్ శనివారం బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో విలేకరులకు వివరాలు వెల్లడించారు. నైజీరియాకు చెందిన ఒకారో కాస్మోస్ రామ్‌సే అలియాస్ ఆండీ 2014లో బిజినెస్ వీసాపై ఢిల్లీకి వచ్చాడు. అక్కడి నుంచి నైజీరియాకు దుస్తులు ఎగుమతి చేసేవాడు. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చి షేక్‌పేటలో స్థిరపడ్డాడు. దుస్తుల వ్యాపారం చేస్తున్నట్లు నటించి వాటి మాటున నైజీరియా నుంచి మాదక ద్రవ్యాలు దిగుమతి చేసుకొని సరఫరా చేసేవాడు. 2016లో మరో నైజీరియన్ అబ్రహం జాకబ్ ఉకోహోతో కలిసి జైలుపాలయ్యాడు. బయటకు వచ్చి బెంగళూరులో ఉన్న నైజీరియన్ ఒబాసితో కలిసి అక్కడ, హైదరాబాద్‌లో డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఆండీ టెలీగ్రామ్ యాప్‌ను వినియోగిస్తూ వినియోగదారులను కోడ్ భాషలో సంప్రదిస్తూ గుట్టుగా కొకైన్, డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. దృష్టి సారించిన హెచ్ న్యూ ఇన్‌స్పెక్టర్ డానియెల్, ఫిల్మ్‌నగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ బృందం సాంకేతిక ఆధారాలతో పట్టుకున్నారు. ఫిల్మ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

డ్రగ్స్ స్మగ్లర్ లక్ష్మీపతి అరెస్టు

హైదరాబాద్ సిటీ : జైలుకెళ్లి వచ్చాక కూడా పద్ధతి మార్చుకోకుండా డ్రగ్స్ విక్రయాలకు పాల్పడుతున్న ఓ యువకుడిని హైదరాబాద్ నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్‌న్యూ) పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మిక పెరుమాళ్ బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన లక్ష్మీపతి అలియాస్ లక్కీ బీటెక్ చదవడానికి నగరానికి వచ్చాడు. ఈ క్రమంలో గంజాయికి అలవాటుపడ్డాడు. తర్వాత గంజాయి సరఫరా మొదలెట్టాడు. తనకున్న పరిచయాలతో అరకు, విశాఖ నుంచి గంజాయి, హాష్ ఆయిల్‌ను తెచ్చి నగరంలోని విక్రయిస్తూ పలుమార్లు కటకటాల పాలయ్యాడు. బయటకు వచ్చాక రూట్ మార్చి గోవా, ముంబై నగరాలకు టూరిస్టుగా వెళ్లి డ్రగ్స్ పెడ్లర్స్‌ను పరిచయం చేసుకున్నాడు. సరుకు కొనుగోలు చేసి గుట్టుగా ట్రావెల్స్ బస్సులో తెచ్చి నగరంలో కియా కారులో తిరుగుతూ వినియోగదారులకు సరఫరా చేసేవాడు. విశ్వసనీయ సమాచారం మేరకు హెచ్‌న్యూ ఇన్‌స్పెక్టర్ డానియెల్, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరరెడ్డి బృందం లక్ష్మీపతి అలియాస్ లక్కీని అరెస్టు చేశారు. అతని వద్ద రూ. 1.30 లక్షల విలువైన 43 ఎల్‌ఎస్‌డీ బ్లాట్స్, కియా కారు, మొబైల్ స్వాధీనం చేసుకున్నారు. మొత్తం సొత్తు విలువ రూ. 11.50 లక్షలు ఉంటుందని డీసీపీ తెలిపారు.



నిందితులు, స్వాధీనం చేసుకున్న వాహనాలతో సైఫాబాద్ డీఐ నరేష్, ఎస్ఐ నిరంజన్

బైక్‌ల దొంగలముఠా అరెస్ట్

19 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న సైఫాబాద్ పోలీసులు

పంజాగుట్ట, జూన్1 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధుల్లోని పలు ప్రాంతాల్లో నిలిపి ఉంచిన ద్విచక్రవాహనాలను దొంగలిస్తున్న దొంగల ముఠాను సైఫాబాద్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నామని డీఐ పి.నరేష్ తెలిపారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఫైజాబాద్ జిల్లా బహు మండల్ రిదౌలీ గ్రామానికి చెందిన అక్బర్ మీర్జా అలియాస్ గుడ్డు(54) నగరంలోని రాజేంద్రనగర్‌లో ఉంటూ ఎంబ్రాయిడరీ పనిచేస్తున్నాడు. నాంపల్లికి చెందిన కారుడ్రైవర్ అబ్దుల్ సలీమ్‌ఖాన్ అలియాస్ సలీమ్(55), బహదూర్‌పురా ఎంఎంపహాడీ ఖాయంనగర్‌కు చెందిన మీర్‌వాసి హైదర్ మూస్వి(34), సూర్యాపేట జిల్లాకు చెందిన రాజు(38) (మాసాబ్‌ట్యాంక్‌లోని ఓ ప్రైవేట్ హాస్టల్‌లో వంటపని) వీరంతా ఒక ముఠాగా ఏర్పడ్డారు. దురలవాట్లకు బానిసలై సులభంగా డబ్బులు సంపాదించడానికి ద్విచక్ర వాహనాలను దొంగలించాలని అనుకున్నారు. దీంతో మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లోని పలు ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశాల్లో వెళ్లి వాహనదారుల కదలికలను గమనిస్తుంటారు. వాహన యజమానులు ద్విచక్రవాహనాలను పార్క్ చేసి అక్కడి నుంచి వెళ్లగానే మాస్టర్ కీతో వాటిని దొంగిలిస్తుంటారు. ఇటీవల ద్విచక్రవాహనాల దొంగతనాలు అధికం కావడంతో సైఫాబాద్ పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు సైఫాబాద్ ప్రాంతంలో మహ్మద్ అబ్దుల్ సలీమ్ ఖాన్‌ను అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించగా ముఠాతో కలిసి ద్విచక్రవాహనాలు దొంగలిస్తున్నట్టు అంగీకరించాడు. గతంలో హైదరాబాద్ కమిషనరేట్‌లోని నాంపల్లి, నారాయణగూడ, బాగంబజార్, కర్నూల్ జిల్లా ఓవర్కల్ పోలీస్‌స్టేషన్‌లలో ఆటో మొబైల్ దొంగతనాల కేసులో అరెస్టు అయి జైలుకు కూడా వెళ్లాడు. అతనిపై పీడీ యాక్ట్ కూడా పెట్టారు. అతనిచ్చిన సమాచారం మేరకు మరో ముగ్గురు ముఠా సభ్యులను అరెస్ట్ చేశారు. వారి నుంచి 19 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. కేసును ఎస్ఐ నిరంజన్ దర్యాప్తు చేస్తున్నారు. ఈ సందర్భంగా ముఠాను పట్టుకున్న అధికారులు, సిబ్బందిని పైఅధికారులు అభినందించారు.

గ్రేటర్‌లో 23 బస్ డిపోల్లో ఈవీ చార్జింగ్ స్టేషన్లు...!

- ఎలక్ట్రిక్ బస్సులు పెరుగుతున్న నేపథ్యంలో ఆర్టీసీ ముందస్తు ఏర్పాట్లు
- హెచ్‌టీ లైన్లతో ఈవీ స్టేషన్ పనులు ప్రారంభం



మియాపూర్ 1 డిపోలో ఏర్పాటు చేసిన ఈవీ చార్జింగ్ స్టేషన్

హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ జోన్‌లో ప్రతి బస్‌డిపోలో ఈవీ చార్జింగ్ స్టేషన్లు అందుబాటులోకి తెచ్చేదిశగా ఆర్టీసీ పనులు మొదలుపెట్టింది. కంటోన్మెంట్, మియాపూర్ 1 డిపోలో ఎలక్ట్రిక్ బస్సుల చార్జింగ్ కోసం ఇప్పటికే ఈవీ చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేసిన ఆర్టీసీ, గ్రేటర్‌జోన్‌లోని మరో 23 బస్‌డిపోల్లో ఈవీ (ఎలక్ట్రికల్ వెహికిల్) చార్జింగ్ స్టేషన్లు జూలై చివరినాటికి అందుబాటులోకి తెచ్చేదిశగా అడుగులేస్తోంది. ప్రస్తుతం గ్రేటర్‌జోన్‌లో 62 ఎలక్ట్రిక్ బస్సులు నడుస్తుండగా మరో 20 ఎలక్ట్రిక్ బస్సులు జూన్ చివరినాటికి అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరుగుతున్న క్రమంలో హెచ్‌సీయూ, ముషీరాబాద్, కూకట్‌పల్లి, బీహెచ్‌ఈఎల్, మియాపూర్-1తో పాటు ఫలక్‌నుమా, ఫరూక్‌నగర్, మహేశ్వరం, రాజేంద్రనగర్, బండ్లగూడ, హయత్‌నగర్-1, హయత్‌నగర్-2, మిధాని, ఉప్పల్, దిల్‌సుఖ్‌నగర్, చెంగిచెర్ల, కుషాయిగూడ, జీడిమెట్లతో పాటు అన్ని బస్ డిపోల్లో ఈవీ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నారు. జూలై చివరినాటికి బస్‌డిపోల్లో దశలవారీగా ఈవీ స్టేషన్ల ప్రారంభానికి ఆర్టీసీ చర్యలు చేపట్టింది. జిల్లా బస్సుల కోసం పలు డిపోలు, సిటీబస్సుల కోసం మరికొన్ని బస్‌డిపోల్లో ఈవీ స్టేషన్లను కేటాయించేలా ఏర్పాట్లు చేస్తోంది.

24 ఈ రూట్‌లో 8 మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులు

- ఈసీఐఎల్ ఎక్స్ రోడ్ - సికింద్రాబాద్‌కు రేపటి నుంచి షురూ
- పుష్పక్ ఏసీ బస్సులకు కొత్తగా నెలవారీ రూట్ పాస్

హైదరాబాద్ సిటీ, జూన్ 1(ఆంధ్రజ్యోతి): ఈసీఐఎల్ క్రాస్ రోడ్ నుంచి సికింద్రాబాద్ (రూట్ నెంబర్ 24ఈ)వరకు 8 కొత్త మెట్రో ఎక్స్‌ప్రెస్ సర్వీసులను గ్రేటర్‌ఆర్టీసీ సోమవారం (జూన్ 3)నుంచి అందుబాటులోకి తెస్తుంది. ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ నుంచి వయా ఏఎస్‌రావునగర్, సైనిక్‌పురి, షాపింగ్ కాంప్లెక్స్, అమ్ముగూడ, నాగదేవత దేవాలయం, లాల్‌బజార్, కార్ఖానా, జేబీఎస్ మీదుగా సికింద్రాబాద్‌కు చేరుకుంటాయని గ్రేటర్‌ఆర్టీసీ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్ నుంచి సికింద్రాబాద్ మొదటి బస్సు ఉదయం 5.53, చివరి బస్సు రాత్రి 9.07నిమిషాలకు ఉంటుంది. సికింద్రాబాద్ నుంచి ఈసీఐఎల్ ఎక్స్‌రోడ్‌కు మొదటి బస్సు ఉదయం 6.30, చివరి బస్సు రాత్రి 8.52 నిమిషాలకు ఉంటుందని అధికారులు తెలిపారు.

పుష్పక్ ఏసీ బస్సులకు రూట్ పాస్‌లు

పుష్పక్ ఏసీ బస్సుల్లో ప్రయాణించేవారి కోసం తొలిసారిగా రూట్ పాస్‌లను ఆర్టీసీ ప్రవేశపెట్టింది. శంషాబాద్, ఆరాంఘర్, బాలాపూర్, గచ్చిబౌలి నుంచి రాజీవ్ గాంధీ ఎయిర్‌పోర్ట్‌కు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం రూట్‌పాస్‌లను ఆర్టీసీ అందుబాటులోకి తెచ్చింది. పుష్పక్ ఏసీ బస్సులు నిరంతరం ఏసీ సౌకర్యంతో 24 గంటల పాటు ఏసీ, ఏఎం, ఏఎల్, ఏజీ రూట్లలో ఫ్రీక్వెన్సీతో ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయని అధికారులు చెబుతున్నారు. గ్రేటర్‌లో అన్ని బస్‌పాస్ కేంద్రాల్లో రూట్‌పాస్‌లు అందుబాటులో ఉంటాయని, వివరాలకు 8008204216/ 9959224811లను సంప్రదించవచ్చన్నారు.

రూట్	ప్రారంభం - ముగింపు	బస్‌చార్జీ	నెలవారీ బస్‌పాస్	రూట్ బస్‌పాస్ (కొత్తగా అందుబాటులోకి తెచ్చింది)
ఏసీ/ఏఎం	శంషాబాద్ - ఎయిర్‌పోర్ట్	100	5,000	2,110
ఏపీ/ఏఎం	అరంఘర్ - ఎయిర్‌పోర్ట్	150	7,500	3,160
ఏఎల్	బాలాపూర్ - ఎయిర్‌పోర్ట్	100	5,000	2,110
ఏజీ	గచ్చిబౌలి - ఎయిర్‌పోర్ట్	250	12,500	4,210

ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలిప్పిస్తానని టోకరా

- నిరుద్యోగుల వద్ద భారీగా నగదు వసూలు

పేట్‌బషీరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): ఉద్యోగాలిప్పిస్తానని నమ్మించిన ఓ కేటుగాడు నిరుద్యోగుల వద్ద భారీగా నగదు వసూలు చేసి పరారయ్యాడు. పేట్‌బషీరాబాద్ పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. నిజామాబాద్ జిల్లా పిట్లం మండలానికి చెందిన కెతావత్ సంతోష్, సుగుణ దంపతులు కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్కు బాలాజీ అపార్ట్‌మెంట్‌లో మూడేళ్లుగా నివాసముంటున్నారు. సంతోష్ తాను ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నానని, ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలు ఇప్పిస్తానని తెలిసినవారు, పరిచయస్తులకు చెప్పి నమ్మించాడు. బంధువైన నవీన్, ప్రతీక్ రాజు, ప్రవీణ్, వీరేందర్, శేఖర్, సురేష్ వర్మ, వీరన్న, సురేంద్ర వద్ద రూ. 6 లక్షల నుంచి రూ. 12 లక్షల వరకు నగదు వసూలు చేశాడు. ఫేక్ హాల్‌టికెట్లతో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ సమీపంలో తన కారులోనే వారితో పరీక్షలు రాయించి ఉత్తీర్ణత పొందినట్లుగా ఫేక్ సర్టిఫికెట్లు, అపాయింట్‌మెంట్ లెటర్స్ ఇచ్చాడు. వాటితో బాధితులు గత నెల 27న బేగంపేట్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీకి వెళ్లగా.. అవి ఫేక్‌గా అధికారులు గుర్తించారు. మోసపోయామని గ్రహించిన బాధితులు శనివారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. పలుజిల్లాలకు చెందిన మొత్తం 54 మంది నిరుద్యోగుల వద్ద రూ. 64 లక్షల వరకు కాజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

రూ. 4 కోట్లు కొట్టేసిన ఇద్దరి అరెస్టు

హైదరాబాద్ సిటీ : కంపెనీ పేరులోని అక్షరాలు మార్చి, తాను పనిచేస్తున్న సంస్థకే టోపీ పెట్టిన ఇద్దరు ఉద్యోగులను సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగ అధికారులు అరెస్ట్ చేశారు. చెంగిచెర్లకు చెందిన యాసిరెడ్డి అనిల్ కుమార్ (41), సికింద్రాబాద్‌కు చెందిన మందల రాజ్‌కుమార్‌లు ఇస్తారా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఫ్లోర్ మేనేజర్లుగా పనిచేస్తున్నాడు. సహోద్యోగి రాజ్‌కుమార్‌తో పాటు నగరంలో సంస్థ నిర్వహణలో ఉన్న ఫుడ్‌కోర్టుల ఉద్యోగులతో కలిసి అనిల్‌కుమార్ మోసానికి తెరతీశాడు. 'ఇస్తారా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' పేరును పోలిన విధంగా 'ఇస్తా పార్క్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్' పేరుతో సంస్థను స్థాపించాడు. ఫుడ్‌కోర్టు కౌంటర్లలో తను స్థాపించిన సంస్థకు చెందిన క్యూఆర్ కోడ్‌ను పెట్టి కస్టమర్ల డబ్బును తన ఖాతాలోకి మళ్లించేవాడు. రాబడిలో తగ్గుదల గుర్తించిన సంస్థ ప్రతినిధులు ఆరా తీయగా బాగోతం బయట పడింది. ఉద్యోగులు మోసపూరితంగా రూ.4.15 కోట్లు కాజేశారని, వారిపై చర్య తీసుకోవాలని సంస్థ ప్రతినిధి మహ్మద్ ఇర్షాద్ హుస్సేన్ సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రధాన సూత్రధారి అనిల్‌కుమార్, అతడికి సహకరించిన రాజ్‌కుమార్‌ను అరెస్ట్‌చేశారు. విచారణలో నిందితుడు అనిల్‌కుమార్ రూ. 2 కోట్ల మేర సంస్థ డబ్బు తన ఖాతాలోకి మళ్లించినట్టు అంగీకరించాడు. రూ.70 లక్షల వరకు తనకు సహకరించిన ఉద్యోగులకు ఇచ్చానని, రూ. 60 లక్షలు చిట్టీ కట్టానని, మిగతా డబ్బు ఖర్చుచేశానని, రాజ్‌కుమార్‌కు రూ. 10 లక్షలు ఇచ్చినట్టు చెప్పాడు.

రుణం ఇప్పిస్తామని రూ.18.67 లక్షలు కాజేత..

హైదరాబాద్ సిటీ : రుణం ఇస్తామని చెప్పి ఓ ప్రైవేట్ ఉద్యోగి వద్ద రూ.18.67లక్షలను సైబర్ నేరగాళ్లు కాజేశారు. వివరాలిలా ఉన్నాయి. నగరానికి చెందిన ఓ ప్రైవేట్ ఉద్యోగి రుణాలిచ్చే సంస్థల కోసం ఆన్‌లైన్‌లో వెతికాడు. సిటీ క్యాపిటల్ సర్వీస్ ప్రకటన చూసి ఫోన్‌లో వారిని సంప్రదించాడు. వారి సూచన మేరకు ప్రొఫైల్ పంపిన తర్వాత లోన్ అప్రూవల్ అయినట్లు లెటర్ పంపారు. ప్రాసెసింగ్ ఫీజు చెల్లిస్తే మిగతా పని మొదలెడతామని చెప్పడంతో బాధితుడు వారి ఖాతాకు కొంత డబ్బు బదిలీ చేశాడు. వివిధ పత్రాల అప్‌లోడ్, లీగల్ ఓపీనియన్, లోన్ ఇన్సూరెన్స్ అంటూ వివిధ రకాల ఫీజులతో రూ. 18.67 లక్షలు వసూలు చేశారు. ఎంతకూ రుణం ఇవ్వక పోవడంతో బాధితుడు గట్టిగా నిలదీశాడు. దీంతో అవతలి వ్యక్తులు స్పందించడం మానేశారు. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు సిటీ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు.

నెల వ్యవధిలో రూ.4.09 కోట్లు ఫ్రీజ్ చేశాం: సీపీ

సైబర్ నేరాల ఫిర్యాదులపై స్పందించిన సైబర్ క్రైం అధికారులు మే 1 నుంచి 31 వరకు వివిధ బ్యాంకులకు చెందిన ఖాతాల్లోని రూ. 4,09,23,217 ఫ్రీజ్ చేసినట్లు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ ఖాతాల్లోని డబ్బును బాధితులకు తిరిగి ఇచ్చేందుకు కోర్టులో పిటీషన్ వేశామన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసి సంపాదించిన డబ్బును ఫ్రీజ్ చేయడం ద్వారా నేరగాళ్లకు కళ్లెం వేయడంతోపాటు బాధితులకు న్యాయం జరుగుతుందన్నారు. నెల వ్యవధిలో బాధితుల ఫిర్యాదుతో పెద్ద మొత్తంలో డబ్బు సీజ్ చేయడం సైబర్ క్రైం అధికారుల మెరుగైన పనితీరుకు నిదర్శనమని కితాబిచ్చారు.



ప్రపంచ క్యాన్సర్ సర్వైవర్స్ డే కార్యక్రమంలో పాల్గొన్న అపోలో క్యాన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్ రెడ్డి, కేన్సర్ విజేతలు

కేన్సర్ విజేతలకు విక్టరీ బెల్

- నమ్మకం, విజయానికి చిహ్నం
- అపోలో కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి

హైదరాబాద్ సిటీ, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): కేన్సర్‌ను జయించిన బాధితులు మోగించే బెల్ బాధపడే రోగుల మనోధైర్యాన్ని కల్పిస్తుందని అపోలో కేన్సర్ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ విజయ్ ఆనంద్‌రెడ్డి తెలిపారు. కేన్సర్‌ను జయించామని, మీరు మీకు ఉపశమనం కలుతుందనే సందేశాన్ని ఈ విక్టరీ బెల్ ద్వారా సూచిస్తుందని విక్టరీ బెల్ నమ్మకం, విజయానికి చిహ్నంగా నిలబడుతుందని అన్నారు. అపోలో కేన్సర్ సెంటర్స్, క్యూర్ ఫౌండేషన్ ఇండియా ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్‌లోని అపోలో కేన్సర్ సెంటర్స్‌లో ప్రపంచ కేన్సర్ సర్వైవర్స్ డేను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి లాబీలో కేర్‌టేకర్‌లు, కేన్సర్ నుంచి బయటపడిన వారు 'విక్టరీ బెల్'ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేన్సర్ రోగులు సానుకూల దృక్పథంతో ఉండాలని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా అపోలో ఆస్పత్రి గ్రూప్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సంగీతరెడ్డి మెసేజ్ పంపించారు. ఈ కార్యక్రమం మానవ చైతన్యానికి నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా కేన్సర్‌ను జయించిన వారిని, చికిత్స పొందుతున్న రోగులను సత్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన వారందరికీ బహుమతులనుఅందజేశారు.

అధికారంలో ఉన్నా లేకపోయినా ..
ప్రజాసేవ చేసేవారే లీడర్

- పట్నం సునీత మహేందర్‌రెడ్డి

సికింద్రాబాద్, జూన్1 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నా, లేకపోయినా నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజాసేవ చేసేవారే లీడర్‌గా మన్ననలు పొందుతారని మల్కాజిగిరి లోక్‌సభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. తాజా ఎన్నికల్లో తనను గెలిపించటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు విశేషంగా శ్రమించారని, వారి రుణం తీర్చుకోలేనిదని కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల ప్రచారంలో తనను అడుగడుగునా ఆదరించిన ప్రజలను తాను జీవితాంతం మరువలేనని పేర్కొన్నారు. తిరుమలగిరి జయలక్ష్మీ గార్డెన్‌లో శనివారం జరిగిన బూత్ ఏజెంట్ల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఆతర్వాత జీహెచ్‌ఎంసీ ఎన్నికలు జరగనున్నాయని, పార్టీ అభ్యర్థుల విజయానికి తాను చిత్తశుద్ధితో కృషి చేస్తానని పార్టీశ్రేణుల కరతాళ ధ్వనుల నడుమ ప్రకటించారు. హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 4వ తేదీ ఎన్నికల ఓట్ల లెక్కింపు జరుగనున్నదని, కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.

పోస్టల్ బ్యాలెట్, ఈవీఎం లెక్కింపును జాగ్రత్తగా పరిశీలించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు, మర్రి అమరేందర్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, దండుగుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో ముగిసిన శాట్స్ శిక్షణ శిబిరాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ (శాట్స్) ఆధ్వర్యంలో నగరంలో ఆరు స్టేడియాల్లో ఏర్పాటు చేసిన వేసవి శిక్షణ శిబిరాలు ముగిశాయి. గత నెల 15వ తేదీన ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని సైక్లింగ్ వెలోడ్రోమ్, గచ్చిబౌలి స్టేడియం, సెంట్రల్ యూనివర్సిటీలో శాట్స్ షూటింగ్ రేంజ్, సికింద్రాబాద్ జింఖానా స్టేడియంలో మొదలైన సమ్మర్ క్యాంప్‌లు ముగిశాయి. సైక్లింగ్ వెలోడ్రోమ్‌లో జరిగిన ముగింపు వేడుకల్లో శాట్స్ అధికారులు శ్రీలత, చంద్రారెడ్డి, ధనలక్ష్మి, కళ్యాణి అడ్మినిస్ట్రేటర్ నందకిషోర్ గోకుల్ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ తీసుకున్న క్రీడాకారులకు సర్టిఫికెట్లు, ప్రతిభావంతులకు పతకాలు ప్రదానం చేశారు.

హత్యలు, దోపిడీలకు పాల్పడుతున్న
ఐదుగురు రౌడీషీటర్ల అరెస్టు

హైదరాబాద్ సిటీ : దారి దోపిడీలు, హత్యలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఐదుగురు రౌడీషీటర్లను సిటీ సౌత్‌ఈస్టు, సౌత్‌వెస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టుచేశారు. వారి నుంచి దేశవాళీ తుపాకీ, 5 రౌండ్ల బుల్లెట్లు, 4 పెద్ద కత్తులు, రెండు ఇనుపరాడ్లు, యాక్టివా వాహనం, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ రష్మి పెరుమాళ్ వివరాలు వెల్లడించారు. కిస్మత్‌పూర్‌కు చెందిన షేక్ ఇర్ఫాన్ డ్రైవర్. ఇతడిపై రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీట్ ఉంది. భౌతిక దాడులు, హత్యలు, దారిదోపిడీలకు పాల్పడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంటాడు. ఇతడిపై ట్రై కమిషనరేట్ పరిధిలో 34 కేసులున్నాయి. లంగర్‌హౌజ్‌కు చెందిన రౌడీషీటర్ షేక్ ఇస్మాయిల్‌తో ఇర్ఫాన్‌కు శత్రుత్వం ఉంది. అతడ్ని అంతమొందించాలని పథకం వేశాడు. ఈ విషయం స్నేహితులైన కాళీమందిర్‌కు చెందిన మహ్మద్ ఆరిఫ్, మాదన్నపేటకు చెందిన రౌడీషీటర్ మహ్మద్ అక్బర్ పాషా, మీర్‌చౌక్‌కు చెందిన రౌడీషీటర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ క్విజార్ యాకుబ్‌కి చెప్పాడు. దేశవాళీ తుపాకీ, 5 రౌండ్ల బుల్లెట్స్‌ను నాందేడ్‌లో రూ. 20 వేలకు కొనుగోలు చేశారు. ఇర్ఫాన్ గ్యాంగ్‌పై నిఘాపెట్టిన సౌత్‌ఈస్టు టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం నలుగురిని అరెస్టు చేశారు. ఇదిలా ఉండగా ఇర్ఫాన్ ప్రత్యర్థి షేక్ ఇస్మాయిల్ ఆదిల్ ఈ ఏడాది జనవరిలో బాలాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో తన అనుచరుల్లో ఒకరైన ముబారక్ సిగర్‌ను హత్య చేశాడు. ఈ కేసులో జైలుకెళ్లిన ఇస్మాయిల్ ఇటీవలే బయటకు వచ్చాడు. మరిన్ని నేరాలు చేయడానికి పెద్ద పెద్ద కత్తులను సిద్ధం చేసుకున్నాడు. నిఘా పెట్టిన సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం అరెస్టు చేశారు. అతని వద్ద 4 పెద్ద కత్తులు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురు ఘరానా నేరస్థులను అరెస్టు చేశారు.



పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న నార్త్‌జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని

పరేడ్ మైదానంలో భారీ ఏర్పాట్లు

అడ్డగుట్ట, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఆదివారం నిర్వహిస్తుండగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా నార్త్‌జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని ప్రత్యేక ఏర్పాట్లను చేపట్టారు. డీసీపీ వెంట బేగంపేట్ ఏసీపీ కృష్ణమూర్తితో పాటు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సీడీఎం కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టిన మేజర్ జనరల్ హర్ష్ చిబ్బర్



సీడీఎం కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టినమేజర్ జనరల్ హర్ష్ చిబ్బర్

అల్వాల్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): మేజర్ జనరల్ హర్ష్ చిబ్బర్ సికింద్రాబాద్ కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ (సీడీఎం) కమాండెంట్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. మేజర్ జనరల్ చిబ్బర్ 1988, డిసెంబర్‌లో ఆర్మీ సర్వీస్ కార్ప్స్‌లో నియమితులయ్యారు. ఆయన విశిష్ట కెరీర్ అకాడమిక్ ఎక్సలెన్స్ స్టీరింగ్ టెక్నాలజీపై దృష్టిసారించారు. బిజినెస్ మేనేజ్‌మెంట్, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో రెండు ఎంఫిల్ డిగ్రీలతో పాటు పబ్లిక్ పాలసీ అనే అంశంపై హర్ష్ చిబ్బర్ పీహెచ్‌డీని కలిగి ఉన్నారు. కమాండెంట్ టెక్నికల్ స్టాఫ్ ఆఫీసర్స్ కోర్సు, హయ్యర్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్ కోర్సు, అడ్వాన్స్‌డ్ ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లను కూడా అభ్యసించారు. మేజర్ జనరల్ చిబ్బర్‌కు మిలటరీలో లోతైన అనుభవం కలిగి ఉన్నారు. తూర్పు, ఉత్తర, పశ్చిమ సెక్టర్‌లలో కీలకమైన భూమికను పోషించారు. ఆయన సైనిక విజయాలతో పాటు అడ్వెంచర్ క్రీడల్లో కూడా నైపుణ్యం కలిగి ఉన్నారు. స్కైడైవర్, పర్వతారోహకుడు దాంతోపాటు కార్ ర్యాలీ డ్రైవర్‌గా రాణించారు. భారతీయ సైన్యానికి మేజర్ జనరల్ చిబ్బర్ ఆదర్శంగా నిలిచారు. 2022 గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేంద్ర ప్రభుత్వం విశిష్ట సేవాపతకంతో పాటు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ కమెండేషన్ కార్డు, జనరల్ ఆఫీసర్ కమాండింగ్ ఇన్-చీఫ్ కమెండేషన్ కార్డులు (రెండు సార్లు) పొందారు. అనేక అవార్డుల ద్వారా విశిష్ట సేవా గుర్తింపును పొందారు.

రైల్వే స్టేషన్‌లో 9.02 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం



పట్టుబడ్డ సిల్వర్ వస్తువులను చూపిస్తున్న రైల్వే డీఎస్పీ జావెద్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రైల్వే అదనపు డీజీపీ మహేష్ భగవత్, రైల్వే ఎస్పీ సలీమాల ఆదేశాల మేరకు శనివారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో జీఆర్‌పీ పోలీసులు జనరల్ చెకింగ్‌చేస్తుండగా ఓ ప్రయాణికుడి నుంచి 9.02 కిలోల వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శనివారం సికింద్రాబాద్ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రైల్వే డీఎస్పీ జావెద్, రైల్వే సీఐ ప్రవీణ్‌కుమార్‌ల కథనం ప్రకారం రైల్వే అదనపు డీజీపీ మహేష్, భగవత్, రైల్వే ఎస్పీ సలీమా ఆదేశాల మేరకు రైల్వే పోలీసులు తనిఖీలు చేస్తుండగా ప్లాట్ ఫా నెంబరు 3లో చిలకలూరిపేట్ పండరపురం గ్రామానికి చెందిన శ్రీరాం నవీన్ కుమార్ అనే ప్రయాణికుడి వద్ద లగేజీని తనిఖీ చేయగా బ్యాగులో రూ8.83లక్షల విలువ చేసే సిల్వర్ ఆభరణాలు కనిపించడంతో ఇతనిని జీఆర్‌పీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి వివచాలను అడిగారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు శ్రీరాం నవీన్ పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో సిల్వర్ ఆభరణాను జీఆర్‌పీ పోలీసులు ఐటీ అధికారులకు అప్పగించారు.